

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 229 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 16, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# పవిత్ర బంధాలు ప్రాణాలు తీస్తున్నాయి






కళ్లలో కారం కొట్టి..

భర్తను కడతేర్చిన భార్య..!

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

స్త్రీలపై పురుషులకు పెరిగిపోతున్న వ్యామోహం ఎక్కడి వరకు దారితీస్తుందో ఎవరికీ తెలియడం లేదని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. దేశంలో పెరిగిపోతున్న భర్తల హత్యల దృష్ట్యా ఎక్కువ శాతం అక్రమ సంబంధంలే కారణమని వెలుగు చూస్తుండడం భరించలేకపోతున్నామన్నారు. కలకాలం జీవించడం కోసం కన్న తల్లిదండ్రులను బంధుమిత్రులను వదిలేసి భర్తే జీవితం భర్తే జీవనం భర్తే శాశ్వతం అని వివాహ బంధంతో ఒకటై అనవాహిక కారణాలతో తప్పుడు మార్గాలను ఎంచుకొని భర్తలను కిరాతకంగా

- మిగతా 2లో..

భర్తలను కిరాతకంగా చంపుతున్న భార్యలు

90 శాతం అక్రమ సంబంధాలే కారణమా ?

దాంపత్య జీవితం నచ్చకపోతే విడిపోవాలి గాని చంపుకోవడమేంటి

కారణం లేకుండా సినీ ఫక్కీలో చంపుతున్నారు

మద్యం మత్తులో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు

తాత్కాలిక ఆనందం కోసం సర్వస్వమైన భర్తలను చంపుతున్నారు


శాడిస్ట్ భర్తలు భార్యలను వేధిస్తున్నారు


వివాహాలపై ఆసక్తి చూపని యువత

విచ్చలవిడిగా మద్యానికి.... విపరీతమైన డ్రగ్స్‌కు అలవాటు పడుతున్న యువత

కన్నపిల్లలను సైతం పొట్టన పెట్టుకుంటున్నారు:డాక్టర్ బరిగెల శివ

2





## డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్

7

## ఫోన్ ట్యాపింగ్ కేసు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

వివరాలు 7లో

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

7



## ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కి వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.



## అందోల్ నియోజకవర్గం

ఎడ్యుకేషన్,హెల్త్ కేర్ హబ్‌గా మారుస్తా..

అందోల్ నియోజకవర్గంలో పలు పాఠశాలలు,కళాశాలలు పరిశీలించిన మంత్రి

అందోల్ జోగిపేట రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పవిత్ర బంధాలు ప్రాణాలు తీస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

చంపుతున్నారన్నారు.ప్రియుల్ల మోజులో పడి కన్న పిల్లలను కూడా చంపుకుంటున్న కసాయి తల్లులు లేకపోలేదన్నారు.కొన్నిచోట్ల శాడిస్ట్ భర్తల వేధింపులను శాడిస్ట్ భర్తల దాడులను తట్టుకోలేక భార్యలు నేరుగా హత్యలు చేస్తుంటే చాలాచోట్ల భార్యాభర్తలు మద్యానికి డ్రగ్స్ కు అలవాటు పడి కుటుంబ కలహాల గొడవలతో మనస్పర్ధలు తెచ్చుకొని అవన్నీ పతాక స్థాయికి చేరుతుండడంతో ఒకరిని ఒకరు చంపుకుంటున్నారన్నారు కల్తీ మందు కల్తీ వ్యసనంల కల్తీ డ్రగ్స్ కల్తీ వ్యాపకంలా తయారైపోయి విచ్చలవిడిగా చంపుకుంటున్నారన్నారు.భార్యా భర్తలకు ఒకరిపై మరొకరికి పూర్తి నమ్మకం భరోసాలు ఉంటున్నప్పటికిని మధ్యస్థంగా చంపబడడానికి బలమైన కారణాలు భార్య భర్తల మధ్య పరాయి పురుషులు చేరిపోయి దాంపత్య జీవితాలను చెడగొడుతూ చాలా చోట్ల స్త్రీలను లొంగదీసుకుని తిరిగి వాల్ల మోజులో సొంత భార్యలచే భర్తలను కిరాతకంగా చంపే దారుణమైన పరిస్థితులను తయారు చేస్తున్నందున వాటన్నిటిని చూడవలసి వస్తున్నందుకు సమాజం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. చాలా చోట్ల యువత సహజీవనాలకు అలవాటు పడుతూ వివాహాలకు దూరంగా ఉండడానికి బలమైన కారణాలు ఇవేనన్నారు.కట్టుదిట్టమైన సాంప్రదాయాలు కలిగిన స్త్రీలు కుటుంబాల పట్ల భర్తల పట్ల సమాజం పట్ల బంధువుల పట్ల చాలా గౌరవ మర్యాదలను పెంపొందించుకుంటూ జీవిస్తుండగా కొంతమంది మాత్రం మద్యానికి బానిసలై భర్తలను కిరాతకంగా చంపుతున్నారన్నారు.దాంపత్య జీవితం అన్నాక భార్యాభర్తల మధ్య గొడవలు లేని కుటుంబాలు ఈ భూ ప్రపంచంలో ఒక్కటి లేదన్నారు.సముద్రం అన్నాక అలలు కుటుంబం అన్నాక గొడవలు సర్వసాధారణమని తెలుపుతూ కుటుంబపరమైన గొడవలను భాహ్యా సమాజానికి దోషులుగా చూపించుకునే విధంగా తయారు కావద్దని సూచించారు.దేశంలో సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని ఎక్కడ చూసినా భర్తలను చంపుకుంటూ పోతున్నారన్నారు.పిల్లల జీవితాలు కుటుంబ నేపథ్యం ఏమైపోతుందననే ఏమాత్రం ఆలోచన లేకుండా క్షణికావేశాలకు లోనై భర్తలను అథిదారణంగా చంపుతున్న భార్యలు కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారన్నారు.స్త్రీ దేవతతో సమానమని స్త్రీ జాతిని గౌరవించుకోవడం పురుషుని లక్ష్యమని ప్రపంచమంతా నమ్ముతున్నప్పటికీ ఎక్కువచోట్ల యువతను మైనర్ బాలికలను చిన్నపిల్లలను స్త్రీలను విచక్షణారహితంగా మానభంగాలు చేస్తూ మర్డర్లు చేస్తుండడమే కాకుండా ఊహించని స్థాయిలో రేపిస్టులుగా తయారై గ్యాంగులు గ్యాంగులుగా ఏర్పడి స్త్రీల మానప్రాణాలను తీసేస్తూ కిరాతకంగా చంపేస్తున్న చిల్లర వెధవలు సమాజంలో లేకపోలేదన్నారు.అధికంగా మద్యం సేవించడం మరణాలకు కారణమవుతుండగా డ్రగ్స్ కు అలవాటు పడుతున్న కొంతమంది మహిళలు పురుషులను విచక్షణారహితంగా పరిగణిస్తున్నారన్నారు.అనేక చోట్ల కుటుంబాల నేపథ్యం గొప్పదైనప్పటికిని చంపుకోవాలనే దుర్బుద్ధి పద్ధతులు మాత్రం మారడం లేదన్నారు.వివాహాల వేడుకల కోసం కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తూ ఆడంబరాలతో ,ఆర్భాటాలతో అంగరంగ వైభవంగా వివాహాలను జరిపిస్తున్న తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును కల్లారా చూస్తుండగానే కుటుంబ నేపథ్యాలలో మనస్పార్ధాలు పెరిగిపోతుండడం ఒకరినొకరిని చంపుకునే వరకు తీసుకొస్తున్నాయన్నారు.దేవుళ్లను నమ్ముతూ దయ్యాల కన్నా హీనంగా తయారవుతున్న మనుషులను నేటి సమాజంలో చూస్తున్నందుకు ఎంతో విచారించాల్సి వస్తుందన్నారు.అవసరాలను బట్టి హత్యలు జరుగుతున్నాయా అవసరాల కోసం హత్యలు జరుగుతున్నాయా ఆలోచన రాహిత్యంగా ఉందన్నారు.భార్యాభర్తలు పిల్లలు అనే కుటుంబానికి విలువలు లేకుండా పోతున్నాయన్నారు.ఒంటరి స్త్రీలను టార్గెట్స్ చేసుకోవడం మానసికంగా వేదించడం మత్తు పానీయాలకు బానిసలు చేయడం తరహా లాంటివి నేటి సమాజంలో కొత్త పందా నడుస్తుందన్నారు.సాటి మహిళలే ఇతర మహిళల పట్ల అసభ్యకరంగా అమర్యాదకరమైన దూషణలతో నిందలు వేస్తూ అల్పానందం పొందుతున్నారన్నారు.అధికార కార్యాలయాల్లో మహిళలను విచక్షణ రహితంగా వేధిస్తున్నారన్నారు.స్త్రీ శక్తిని తక్కువ చూపిస్తూ సమాజాన్ని అగౌరవపరచుకోవడం పురుషులకు తగదన్నారు.గౌరవప్రదమైన హొదాలో ఉండుకుంటూ కూడా స్త్రీ జాతిపై అసహనం వ్యక్తపరచడం అమర్యాదగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు.గత్యంతరం లేక కుటుంబ కలహాల నేపథ్యంలో, గొడవల నేపథ్యంలో భార్యాభర్తల మధ్య రగులుతున్న మనస్పార్ధాల నేపథ్యంలో పలు స్టేషన్లలో పోలీసు అధికారులను ఆశ్రయిస్తున్న స్త్రీలను ఆకర్షణీయంగా అదునుగా చేసుకొని కొంతమంది పోలీసు అధికారులు వాళ్ల వాళ్ల కోరికలు తీర్చుకునే విధంగా దుర్బుద్ధి అలవాట్లను ప్రదర్శిస్తూన్నారన్నారు. అన్నా చెల్లె అక్క తమ్ముడు పిన్ని కొడుకు అత్త అల్లుడు కోడలు మామ అనే వావి వరసలు లేకుండా తిరుగుతూ చరిత్ర హీనతను తలపించే క్రియలను నేటి సమాజంలో చూడాల్సి వస్తుందన్నారు.సమాజంలో పెరిగిపోతున్న భర్తల హత్యల పట్ల వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.కొత్త రకపు సాంప్రదాయాలకు అలవాటు పడుతున్న మనుషుల పద్ధతులనుబట్టి భర్తల ప్రాణాలు గాల్లో తేలాడుతున్నాయన్నారు.భార్య మనులే కొన్నిచోట్ల సుపారీలు చెల్లిస్తూ భర్తలను చంపిస్తున్నారన్నారు.సునాయాసంగా ప్రాణాలు తీసేదేంది జైలు జీవితాలను గడుపుడేందని సమాజ బాగోగుల దృష్ట్యా ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ సంబంధం ముసుగులో కొన్నిచోట్ల కన్న పిల్లలను కూడా కసాయిలకన్న హీనంగా చంపేస్తున్నారన్నారు.వరకట్నాల వేధింపులతో మహిళలను వేధిస్తూ,చంపుతున్న మానవ మృగాలను ఏం చేసినా పాపం లేదని పేర్కొన్నారు.అనేక చోట్ల కుటుంబాల నేపథ్యంలోని స్థిరాస్తుల లావాదేవీల విషయాలలో కూడా హత్యలు జరిగే ఆస్కారాలు కనిపిస్తున్నాయన్నారు.న్యాయస్థానాలు కూడా సమాజంలో పెరిగిపోతున్న భార్యాభర్తల మధ్య గొడవలకు సంబంధించిన హత్యల పట్ల ఏం చేయలేకపోతుండడం బాధాకరమన్నారు.సమాజంలో ఎక్కడ చూసిన కల్తీ మందు తాగుతూ ఉండడం ఎర్రిలేచిన కుక్కల కన్నా హీనంగా ప్రవర్తిస్తుండడం కుటుంబాల్లో జరిగే గొడవలకు కారణాలు లాంటివన్నారు.చాలాచోట్ల కుటుంబాల నేపథ్యం కూడా హత్యలను ప్రేరేపిస్తూ బలపరుస్తుందన్నారు.ప్రభుత్వాల మౌన ప్రదర్శన ప్రజలపై పెనుబారాన్ని చూపిస్తూ చివరకు అది కుటుంబాలపై పడిందని ఏ కుటుంబంలో చూసిన ఎవరు ఎప్పుడు ఎక్కడ ఎలా చనిపోతున్నారో....చంపబడుతున్నారో.... కిరాతకంగా హత్యలు చేయబడుతున్నారో ఎవరికి పొంతన లేకుండా పోతున్నారు.చివరకు విచ్చలవిడిగా,అక్రమంగా అన్యాయంగా,సామాన్య ప్రజల కొంపలు ముంచి సంపాదిస్తున్న అక్రమ ఆస్థిదారులు కూడా ఏ విధమైనటువంటి జీవితాలను అనుభవిస్తున్నారో వాళ్ల వాళ్ల మనస్సాక్షికే తెలియాలన్నారు.స్త్రీలను గౌరవించే పురుషులకు సమాజంలో ఎక్కడలేని మర్యాదలు దక్కుతాయని అలాంటి వాళ్ళు అపనిందలపాలైనప్పటికిని మనస్సాక్షిలో మాత్రం వెలకట్టలేని టన్నుల కొద్ది ఆత్మగౌరవంతో జీవిస్తారన్నమాట వాస్తవమన్నారు.స్త్రీ సమాజాన్ని గౌరవించుకుందాం నవ సమాజాన్ని నిర్మించుకుందామని తెలుపుతూ స్త్రీలు కారణం లేకుండా భర్తలను చంపడం మానుకోవాలని కుటుంబాల నేపథ్యాలను బలపరుచుకోవాలని సూచించారు.అన్నిటికి మించి కల్తీ మందు కుటుంబాలను కడతేరుస్తుందని మత్తు పదార్థాలను, విష పదార్థాలను మానవుల ప్రాణాలను తీయడానికి మారణాయుధాలుగా వాడుకునే సాంకేతిక పరిజ్ఞానాన్ని కొంతమంది కసాయి స్త్రీ, పురుషులు, ఉపయోగిస్తున్నారని వాటిపై వీలైనంత త్వరగా ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు.

# పాత రోడ్డు.. గుంతలమయం..

**రవాణా సౌకర్యాలకు పూర్తి అంతరాయం**
**పిల్లల జీవితాలతో చెలగాటలాడుతున్న పలవెల్పుల రోడ్డు**
**భూకబ్జాల కోసమే నాలా రోడ్డును దారిగామల్చారు**
**ఫిల్టర్ బెడ్ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు**
**కావాలనే రోడ్డుపై నీళ్లు వదులుతున్నారు**
**ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్నది ఎవరు**
**20 ఏళ్లుగా గదే రోడ్డు గవ్వె బతుకులు**
**మున్సిపల్ అధికారుల మొండి వైఖరిపై తీవ్రంగా మండిపడుతున్న ప్రజలు**
**ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కనికరించి సాయం చేయాలి**
**స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ తక్షణమే స్పందించాలి**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

హన్మకొండ జిల్లాలోని పలువేల్పుల కరీంనగర్ ప్రధాన రహదారి గుంతలమయంతో నిండుకొని ప్రజల రవాణా రాకపోకులకు తీవ్ర అంతరాయాలను కలిగిస్తూ పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లి వస్తున్న విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంది. భూ కబ్జాదారులు కబ్జాలు చేసిన నాల భూమిలో సుమారుగా 2000 గజాల భూమిని అక్రమంగా కబ్జాలు చేసి దొంగ పత్రాలు సృష్టించుకుని ఇల్లు నిర్మించుకోవడమే కాకుండా నాలను పూర్తిగా మూసివేసి ఫిల్టర్ బెడ్ కాంపౌండ్ మూల మీద రోడ్డుపైకి నీటి కాలువను ఏర్పాటు చేసుకొని ప్రజల జీవితాలతో చెలగాటాలాడుతున్నారు.మిషన్ భగీరథ పైపులైను లీక్ అవ్వడం రోడ్డుపైకి నీళ్ళు రావడం ఒకెత్తైతే హెచ్.పీ గ్యాస్ గోడం మూల మీద ఇండ్లకు సంబంధించిన డ్రైనేజీ మురికి నీరు రోడ్డుపై పేరుకుపోయి ప్రజల ప్రయాణాలకు తీవ్రమైన అంతరాయాలు కల్పిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తుంది.ఇట్టి సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ఫిల్టర్ బెడ్ అధికారులకు సమాచారం చేరవేసినప్పటికిని మొండి వైఖరితో పట్టించుకోకుండా వదిలేస్తుండడమే కాకుండా గంటల తరబడి నీటిని రోడ్డు పైకి వదులుతున్నారు.మున్సిపల్ అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ కనీసం పరిశీలించిన దాఖలు లేకపోవడం మున్సిపల్ అధికారుల మొద్దుబారినతనానికి నిదర్శనంగా మారిపోయింది.20 సంవత్సరాలుగా నకిలీ,రాళ్లు, గుంతల రోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు రోడ్డు సౌకర్యం ఎప్పుడు లభిస్తుందో తెలియదు గానీ ఇప్పటికీ సుమారుగా 100 సార్లు ప్రజలు రోడ్డుపై పడిన దాఖలాలు కలవు.ప్రజా ప్రయోజనార్థం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యను పరిగణలోనికి తీసుకొని మునిసిపల్ అధికారులను హెచ్చరిస్తుండడంతో పాటు ఫిల్టర్ బెడ్ అధికారులను మందలించి రోడ్డుపైకి నీరు రాకుండా తగిన విధంగా సహాయ పడాలని తక్షణమే మున్సిపల్ అధికారులచే రోడ్డు మరమ్మతులు జరిపించి ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యాలకు అంతరాయాలు ఏర్పడకుండా సహాయపడాలని ప్రజలందరూ వేడుకుంటున్నారు.అదే సందర్భంలో స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దేవరకొండ ఐలేశ్వర్ తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి రోడ్డుపైకి నీరు రాకుండా కొన్ని చోట్ల డ్రైనేజీ నీరు రాకుండా మిషన్ భగీరథ నీళ్లు రాకుండా రోడ్డుమీద ప్రజలు సాఫీగా ప్రయాణాలు కొనసాగించుకునే విధంగా చొరవ చూపాలని ప్రజలందరూ కోరుతున్నారు.అసలు నాలను మూసేసి ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు.









# అందోల్ నియోజకవర్గం ఎడ్యుకేషన్,హెల్త్ కేర్ హబ్‌గా మారుస్తా..

**అందోల్ నియోజకవర్గంలో పలు పాఠశాలలు,కళాశాలలు ౧ పరిశీలించిన మంత్రి**
**అందోల్ జోగిపేట రహదారి విస్తరణ పనులు పరిశీలించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**జై భీమ్ న్యూస్ (సంగారెడ్డి)**

అందోల్ నియోజకవర్గం ను ఎడ్యుకేషన్, హెల్త్ కేర్ హబ్ గా మార్చనున్నట్లు రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ఆందోల్ మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భముగా పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ... అందోల్ నియోజకవర్గాన్నిరాష్ట్రంలో ప్రత్యేక ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు . అన్నిరంగాలలో అభివృద్ధి చేసి, విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రాజెక్టులు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాల ను మంత్రి సందర్శించారు. ఈ పాఠశాలలో సీస్సార్ నిధులతో నిర్మించిన ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్ బ్లాక్, విద్యార్థుల కోసం అందిస్తున్న భోజన మెనూ మొదలైన వసతులను సమీక్షించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలు , ప్రైవేటు స్కూళ్లకంటే మెరుగైన మౌలిక వసతులతో ముందున్నాయి. విద్యార్థులు క్వాలిటీ విద్యనూ, పోషకాహారాన్నీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాక, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను అందించేందుకు చర్యలు చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ఫెసిలిటీలు, కంప్యూటర్ విద్య, సైంటిఫిక్ ల్యాబ్స్ వంటివి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి వివరించారు. అనంతరం, ఆందోల్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర వసతుల మంత్రి స్వయంగా పరిశీలించారు. సామాజిక అవసరాలను తీర్చేలా నర్సింగ్ విద్యార్థులకు అత్యాధునిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. వేగంగా నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆందోల్ మహిళా పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంత్రి సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదుల నిర్వహణ లను పరిశీలించి, మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. మహిళా విద్యను ప్రోత్సహించేందుకు ఈ పాలిటెక్నిక్ కాలేజీ కీలక పాత్ర పోషించనుందని మంత్రి వివరించారు. పర్యటనలో భాగంగా నాందేడ్ జాతీయ రహదారి నుండి జోగిపేట-ఆందోల్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనులు పరిశీలించారు. అందోల్ ఫ్లైఓవర్ నుండి జోగిపేట పట్టణానికి చేరుకునే ప్రధాన మార్గంగా అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు అందించనుందన్నారు . రోడ్డు విస్తరణతో ఆర్థిక కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలుగుతుంది. అందుకే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ,అని మంత్రి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాణి త్రిష రాజనర్సింహా

**సంగారెడ్డి (జై భీమ్ న్యూస్)**

నోటిమాటలు రాక ఇబ్బంది పడుతున్న జాన్సన్ (8) ను స్పీచ్ థెరపీ శిక్షణ స్కూల్ లో అడ్మిషన్ ఇప్పించాలని త్రిష రాజనర్సింహా గారిని కలసి విజ్ఞప్తి చేసిన వారి తల్లిదండ్రులు జాన్సన్ తల్లిదండ్రుల విజ్ఞప్తి పై తక్షణం స్పందించి పినాకిల్ సంస్థ యాజమాన్యం తో మాట్లాడి స్పీచ్ థెరపీ లో అడ్మిషన్ ఇప్పించిన త్రిష రాజనర్సింహా.. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు జాన్సన్ (8) స్పీచ్ థెరపీ కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిపై ఉన్న అభిమానం తో స్పీచ్ థెరపీ శిక్షణ కోసం పినాకిల్ బ్లూమ్స్ నెట్వర్క్ సంస్థ 1లక్ష 70 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించింది.. స్పీచ్ థెరపీ కోసం పినాకిల్ సంస్థ ఇచ్చిన 1లక్ష 70 వేల రూపాయల చెక్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహా జాన్సన్ తల్లిదండ్రులకు అందించారు. స్పీచ్ థెరపీ శిక్షణ కోసం సాయంగా నిలిచిన మంత్రి దామోదర్ రాజనర్సింహా , త్రిష రాజనర్సింహా గార్లకు జాన్సన్ తల్లిదండ్రులు కృత్షతలు తెలిపారు. అందోల్ నియోజక వర్గం లోని రేగోడ్ మండలం పెద్దతాండ లోని నిరుపేద కుటుంబానికి కు చెందిన వద్యా జాన్సన్ చిన్నప్పటి నుండి నోటి మాటలు సరిగ్గా రాకపోవడం తో ఆందోళన చెంది స్పీచ్ థెరపీ కోసం స్పీచ్ థెరపీ స్కూల్ లో అడ్మిషన్ ఇప్పించాలని వారి తల్లిదండ్రులు త్రిష రాజనర్సింహా గారిని కలసి విజ్ఞప్తి చేసారు. వారి విజ్ఞప్తి పై మానవత్వం తో చలించి వద్యా జాన్సన్ కు స్పీచ్ థెరపీ కోసం నిజాం పేట్ లోని ప్రముఖ స్పీచ్ థెరపీ స్కూల్ పినాకిల్ స్పీచ్ థెరపీ స్కూల్ లో శిక్షణ కోసం అడ్మిషన్ ఇప్పించారు . అవసరమైన డబ్బులను మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిపై ఉన్న అభిమానంతో పినాకిల్ సంస్థ స్పీచ్ థెరపీ కోసం 1లక్ష 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి చేతుల మీదుగా సంగారెడ్డి లోని తన నివాసం లో అందించి అండగా నిలిచారు. స్పీచ్ థెరపీ కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహా,త్రిష రాజనర్సింహా గార్లు అందించిన సాయం పై జాన్సన్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# సంపాదకీయం

## బిసి రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నిఆదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

## పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

**మహబూబ్‌నగర్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీ-సీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

**ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు**
**రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్) :**

ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు-చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ-సీ స్థానాలు తగ్గినట్లు- అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు-చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ-వల నల్గొండ జిల్లాలోని హలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ-లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

## గ్రామాల్లో స్థానిక సంబరం

**ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే పక్షంలో తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇక గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఉపకరిస్తాయని ఆ పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బ్యాంకును సద్వినియోగం చేసుకుని.. సరైన అభ్యర్థులను నిలిపితే ఫలితం ఉంటుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా నిర్వహిస్తారు. పరిషత్ ఎన్నికల్లో మాత్రం పార్టీ గుర్తులు ఉంటాయి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముందుగా పరిషత్ ఎన్నికలను నిర్వహించి, ప్రభుత్వ పనితీరుకు గెలుపు అని చెప్పాలని భావిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తుండగా.. గతంలో రిజర్వేషన్లు తక్కువగా ఉన్న సమయంలోనూ బీసీలు జనరల్ స్థానాల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. ఒకవేళ బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వలేని పక్షంలో పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ గతంలో భావించింది. దానిపై కొంత విమర్శలు రావడంతో ఎలాగైనా చట్టబద్ధత కల్పించాలని భావిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే కేబినెట్ తీర్మానం చేసింది. దాంతో ఆశావహులు పల్లెల్లో ముమ్మరంగా తిరుగుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇటీవలి కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఎక్కువ సంఖ్యలో నిర్మించడం, సన్న బియ్యం పథకం వంటి అంశాలు తమకు కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది.

## స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

**నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి**

**కాకినాడ,జూలై15(జై భీమ్ న్యూస్):**

తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిష అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

## మాకొద్దీ తెల్లదొరతనమంటూ.. నినదించిన కవి

**జాతీయకవి గరిమెళ్ల సత్యనారాయణ**

**శ్రీకాకుళం,జూలై15(జై భీమ్ న్యూస్):**

మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమనించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్రయించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు. 1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

**ముంబై,జూలై15(జై భీమ్ న్యూస్):**

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై'ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పీహెచ్డీ రెన్యువల్ ఫీజు తగ్గించి, ఫీజు తేదీని పొడిగించాలని, ప్రీ పిహెచ్డి ఎగ్జామ్ నిర్వహించాలి

### కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డిని కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు కలిసి పీహెచ్డీ రెన్యువల్ ఫీజు తగ్గించి, ఫీజు కట్టే తేదీని పొడిగించాలని, ప్రీ పిహెచ్డి ఎగ్జామ్ నిర్వహించాలని కలవడం జరిగింది. ఫీజు తగ్గింపు పై సానుకూలంగా స్పందించిన వీసీ రెండు మూడు రోజుల్లో స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్ పెట్టి ఆ మీటింగ్ లో ఫీజు తగ్గింపు పై నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించడం జరిగింది. అదేవిధంగా ఫీజు కట్టే తేదీని కూడా పొడిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రేపటిలోగా ప్రీ పిహెచ్డి నోటిఫికేషన్ విడుదల చేయాలని సంబంధిత అడిషనల్ కంట్రోలర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు అంకిల్ల శంకర్, కేతపాక ప్రసాద్, దొగ్గేల తిరుపతి, కే. ప్రశాంత్, పసుల జానకి రామ్, నరేష్, తిరుపతి, శ్రీకాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభా పురస్కారాలకు విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు, ప్రతిభా పురస్కారాల కన్వీనర్, వోపా అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తెలిపారు. మంగళవారం హనుమకొండ రెడ్డి కాలనీ లోని వోపా కార్యాలయంలో ముఖ్య నాయకులతో చర్చించి నిర్ణయం పై నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. 2025 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తుతో పాటు, మార్కుల సర్టిఫికెట్,బోనఫైడ్ లేదా కండక్ట్ సర్టిఫికెట్,క్యాస్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు 9440313745 నెంబర్ కు జులై 30 వరకు పంపాలన్నారు. గడువులోగా అందిన దరఖాస్తులలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు, ప్రశంసా పత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించునున్నట్లు వారు తెలిపారు. అవసరాన్ని బట్టి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వబడతాయని, ప్రతిభా పురస్కారాల ఎంపికలో కమిటీదే తుది నిర్ణయమన్నారు. ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు, పురస్కారాలు ఇచ్చే తేదీ, వేదిక త్వరలో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వోపా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్ల పంపిణీ

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ చేతుల మీదుగా మంగళవారం హసన్ పర్తి 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు మహానగర పాలక సంస్థ అందిస్తున్న ఆరోగ్య రక్షణ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్, జవాన్లు, స్థానిక పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల సేవలను గౌరవిస్తూ, ఆరోగ్య భద్రత పరిరక్షణకు ఈ కిట్లు అందించడమైంది. ఈ సందర్భంగా గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికులు నిజమైన యోధులు. వారి ఆరోగ్యం మనందరి బాధ్యత. వారు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలమని వారు తెలిపారు.



# కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పి హెచ్ సిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ఓతో జిల్లా కలెక్టర్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ స్నేహ శభారిష్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం మొదలైన వాటిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ గౌతమ్ చౌహన్, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు, సిహెచ్ సి సూపరిండెంట్ నరేష్, హెచ్ ఈ ఓ రవీందర్, పిహెచ్ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్ ,నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్టులు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పైసా వసూల్‌తో పరార్





**అప్పులుచేసి మాయమైన మాయలరాజు అలియాస్ చీరరాజు**
**లక్షల్లో బురిడీ ఇంటికి తాళం వేసిన వైనం**
**లబోదిబోమంటున్న బాధితులు.**
**అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ వేడుకుంటున్నా ప్రజలు**
**నాకు ఎమ్మెల్యే, ఎంపీలతో సత్సంబంధాలు ఉన్నాయంటూ నమ్మించిన తీరు...**
**ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పెళ్లి సంబంధాలు చూస్తామంటూ నమ్మకంగా వ్యవహరించి కూడా ఇచ్చిన చీర రాజు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ మహా నగరలోని 40వ డివిజన్ ఉర్సు కురుమవాడకు చెందిన మసాల రాజు, మాయల రాజు, అలియాస్ చీరరాజు కురుమవాడలో చాలకాలంగా నివాసముంటున్నాడు. చీర రాజు శ్రీ రాజరాజేశ్వరి మసాలా, ఒకప్రక్క డ్రై ఫ్రూట్స్ వ్యాపారంనిర్వహిస్తూ పెళ్లిళ్ల పేరయ్యనంటూ పెళ్లి సంబంధాలు చూడడం, తన దగ్గర ఉన్న మారుతి ఈకో వ్యాన్ తో లోకల్ కిరాయిలు నడపడం, ఈయన దినచర్య. వాహనంలో ఎక్కిన ప్యాసింజర్లతో మాట మాట కలిపి పెళ్లి సంబంధాలు చూస్తాను అనడం, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే బిజినెస్ ను చూపిస్తాను అనిమాయమాటలతో అమాయకప్రజలను తన బుట్టలో వేసుకోవడం అతని నైజం., ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పడం, అన్ని ఇన్ని కాదు మోసం చేయడానికి కాదేదిఅనర్హం అన్నట్లు ప్రతిదానికి ఒక కారణం చూపిస్తూ ఆలేరు ఎమ్మెల్యేకు తన స్వంత అక్క చెప్పిందే వేదం అంటూ, అంతేకాదు బండి సంజయ్ వరకు పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలు ఉన్నాయంటూ అనేక మందిని బురిడీ కొట్టించి లక్షల రూపాయలతో ఇంటికి తాళం వేసి పరారైన వైనం. భర్తకు తోడుగా అప్పులు చేయడంలో మాయ మాటలు చెప్పడంలో భార్య కోమల పాత్ర కూడా అద్భుతంగా ప్రదర్శించిన నాటకం. ఎందుకంటే ఇద్దరు భార్యాభర్తలు ఒకరికి ఒకరు తోడుగా అప్పుచేసి పప్పుకుడు తినిపించడంలో ఆరితేరిన గనులు. ముందస్తుగా ప్లాన్ ప్రకారం రాజు పేరు మీద ఉన్నటువంటి ఆస్తిని మొత్తం భార్య కోమల పేరు మీదికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించి ఇద్దరు అప్పుల వేట మొదలుపెట్టారు. పెరుగుతున్న ఖర్చులు సరైన ఉపాధి ఉన్న, జల్సా ఖర్చులకు విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి వందలాది మంది దగ్గర నుండి లక్షల్లో నగదును తీసుకొని చెప్పా పెట్టకుండా కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు నెలల నుండి కనబడకుండ అజ్ఞాతంలో జీవిస్తున్నారు. ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఎంతో మందిని మోసం చేసిన వైనం చీర రాజుకే చెల్లుతుంది అంటూ ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. వారి కుటుంబ సభ్యులను ఆరా తీయగా హైదరాబాదులో ఉంటున్నాడు మాకేం తెలియదు అంటూ ముఖం చాటేస్తున్నారు. అని మేము మా పుట్టింట్లో తలదాచుకుంటున్నామని విషయాన్ని దాటవేస్తున్నారని బాధితులు లబోదిబోమంటున్నారు. ఇది ఇలా ఉండగా బ్యాంకులో మార్టిగేజ్ లోన్ లో తనకా పై ఉన్న తన ఇంటిని గుట్టు చప్పుడు కాకుండా కుల పెద్దమనిషి ఒకరిద్దరి సహాయంతో అమాయకులైన వేరొకరికి అంటగట్టి ఎవరికి తెలియకుండా తన యొక్క ఇంటిని అమ్మి మిగిలిన సొమ్మును తనకు పంపించాల్సిందిగా చర్చలు చేస్తున్నాడని అంటూ బాధితులు విలపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్ని ఫోన్లు చేసిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదంటూ, మెసేజ్లు పెట్టిన రిప్లై ఇవ్వడం లేదంటూ బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. కానీ స్థానికులు కొంతమంది సహాయ సహకారాలతో తన ఇంటిపై తనపై ఏమేం మాట్లాడుకుంటున్నారు ఏమేం జరుగుతుందని పరారిలో ఉన్న చీరరాజు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు సమాచారం. నమ్మి మోసపోయిన బాధితులు ఏడుస్తూ తమ బాధను శాపనార్థాలతో కన్నీరు మున్నిరవుతున్నారు. అమావాస్య, పౌర్ణమి తేదీలలో కొంతమంది మంత్రగాళ్లను ఆశ్రయించి చీర రాజు, అతని కుటుంబ సభ్యులు రాత్రిపూట వచ్చి తన ఇంటికి గుమ్మడికాయలు నిమ్మకాయలు కట్టుకొని వెళ్తున్నాడని ఒకరిద్దరు అప్పులు ఇచ్చిన వాళ్ళు కలిసి రాజునూ నిలదీయగా నా దగ్గర లేవు ఏం చేసుకుంటారో చేసుకోమని ఇలాగే నన్ను ఫోన్లు చేసి, మెసేజ్లు పెట్టి ఇబ్బంది పెట్టిన, మీ అందరిపై చేతబడి చేపిస్తానని రాజు హెచ్చరించాడని బాధితులు తెలిపారు. అతనికి అప్పులు ఇచ్చి తిరిగి డబ్బులు ఏమైందే అడగడానికి వెళ్లిన బాధితులకు ఇన్ని ఒక మాటకు ఒక మాట సంబంధం లేని మాటలతో పొంతన సమాధానం లేని భయంతో కూడిన సంఘటనలు మాటల మాంత్రికుడు రాజు బాధితులకు చుక్కలు చూపిస్తున్నారని వాపోయారు. నేడో రేపు బాధితులు అందరూ సమిష్టిగా సంబంధిత పోలీస్ స్టేషన్లకు మోసకారి రాజు పై, అతని కుటుంబ సభ్యులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు కొంతమంది తెలిపారు. మరి కొంతమంది బాధితులు మోసకారి రాజు ఇంటి ముందట టెంటు వేసుకొని మాకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే కూర్చుంటామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మోసకారి రాజును ఎక్కడున్నాడో గుర్తించి రాజును, అతని కుటుంబ సభ్యులను చట్టరీత్యా శిక్షించి మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేయగలరని బాధితులు పత్రిక ముఖంగా వేడుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరీ.

# థంప్సప్ కూల్ డ్రింక్‌లో గడ్డి మందు కలిపి భర్తను చంపిన భార్య

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట పట్టణం భవాని కుంట తండా కి చెందిన జాటోతు బాలాజీ(40) ఈ నెల 8 తారీఖున దాటుడు పండుగ రోజు భార్య కాంతికి చికెన్ తెచ్చి వండమని తాను మద్యం సేవించి వస్తానని వెళ్లి తిరిగి ఇంటికి వచ్చాక బాలాజీకి పథకం ప్రకారం ఇంట్లో ఉన్న గడ్డి మందును థంసప్(కూల్ డ్రింక్) లో కలిపి ఇవ్వగా తాగిన బాలాజీకి కొద్దిసేపటి తర్వాత గొంతు మండుతుందని అరుస్తుండగా మృతి చెందలేదని గమనించిన భార్య కాంతి(38) తన బావ అయిన వాంకుడోతు దస్రు (40) ఇంటికి వెళ్లి ఎం తెలియనట్లు ఉంది.బాలాజిని గమనించిన కుటుంభం సభ్యులు ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందడంతో తండ్రి జాటోతు హరిచందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎస్.ఐ చందర్ తెలిపారు.

# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఈఓ వినతిపత్రం అందజేత



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పాఠశాల నుండి బదిలీ అవుతున్న విద్యార్థినులకు డాటా ఎంట్రీ లేదు అనే పేరుతో సమాచారాన్ని ప్రవేట్ పాఠశాల యజమాన్యం ప్రభుత్వ సంక్షేమ పాఠశాలకు బదిలీగా వెళ్తున్న వారికి సమాచారం పంపాలి. కేవీపీఎస్ డిమాండ్ డిఈఓ వినతి పత్రం మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం హనుమకొండ (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ స్కూల్లో ఒకటో తరగతి నుండి 5వ తరగతి ప్రవేశం కొరకు పై చదువుల కోసం ప్రభుత్వం సాంఘిక, సంక్షేమ, గురుకుల, పాఠశాలల్లో పాఠశాలలో ఫీజు రీయింబర్స్మెంట్, ఉచిత విద్య సౌకర్యం కల్పిస్తూ పేద పిల్లలకి నాణ్యమైన విద్య సౌకర్యాన్ని అవకాశం ఇస్తూ ప్రభుత్వం ప్రవేశ పరీక్షల ద్వారా హాస్టల్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ ప్రైవేట్ యజమాన్యం మాత్రం స్కూల్ రికార్డులలో ఆన్లైన్ ద్వారా డాటా ఎంట్రీ చేయకపోవడం వలన ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ డాటా ఎంట్రీ లేదు మీ సీట్ క్యాన్సిల్ అవుతుంది. అని తల్లిదండ్రులు తో చెప్పడం వలన అనేక మంది పేద తల్లిదండ్రులు తమ పిల్లలకి కేటాయించిన సీట్ క్యాన్సిల్ అవుతుందని ఆందోళన చెందుతున్న పరిస్థితులు హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో కనబడుతున్నాయి అంతే కాకుండా ఫీజు బకాయిలు ఉన్నాయని విద్యార్థులకి స్టడీ సర్టిఫికెట్స్ ప్రవేశ పరీక్షల సమయంలో బదిలీ సమయంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వెంటనే ఈ యొక్క ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు యజమాన్యం డాటా ఎంట్రీ బదిలీ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చూడాలని అలాగే ఫీజుల దోపిడిని అరికట్టే విధంగా, నిబంధనలేని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనేకసార్లు వినతి పత్రాల ద్వారా ఫీజుల దోపిడి గురించి చెప్తుతూనే ఉన్నామని ఇప్పటికైనా విద్యార్థుల చదువుకి ఎలాంటి సమస్యలు రాకుండా కలెక్టర్ మరియు ప్రభుత్వ దిష్టి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుల పైననే దేశ భవిష్యత్తు

**పోటీ ప్రపంచంలో స్కిల్స్ డెవలప్మెంట్ ను మెరుగుపరచుకోవాలి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భారతదేశ భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉందని యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జనగామ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే ను పురస్కరించుకొని మంగళవారం జనగామ పట్టణంలో సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వరంగల్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్కిల్స్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయడం అభినందనం, ముఖ్యంగా ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఏ రంగంలో దూసుకెళ్లాలన్నా స్కిల్ డెవలప్మెంట్ మెరుగుపరచుకోవాలి కేవలం ఉద్యోగరీత్యమే కాకుండా ప్రతి రంగంలో ముందుకెళ్లలన్న ముఖ్యంగా మనం స్కిల్ డెవలప్మెంట్ ను మెరుగుపరుచుకున్నప్పుడే ప్రతి యువకుడుబంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. నెహ్రూ యూవ కేంద్ర పూర్వపు వాలంటరీ మంద రాజేష్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత లక్ష్యం వైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశయాల నెరవేర్చుకోవాలని ఈ మధ్య మనం చూస్తున్నాం డ్రగ్స్ యువత పెడదారి పడుతుంది అలాకాకుండా యువత బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వరల్డ్ యూత్ సందర్భంగా వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది గెలుపు పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ప్రథమ బహుమతి ఆదిత్య, ద్వితీయ బహుమతి దీలిప్, తృతీయ బహుమతివిష్ణు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, సదానందం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నూతన తహసీల్దార్ ప్రసాద్ రావును కలిసిన జిల్లా అధ్యక్షులు... హింగే భాస్కర్ మీడియామిత్రులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ప్రసాద్ రావుకు తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తో పాటు మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూమి సమస్యలు ఉన్నప్పటికీ వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రసాద్ రావు కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తో పాటు మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా విలేకరులు శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి రాజు, నార్లగిరి మహేందర్, కందుకూరి మహేష్ చారి, అంబాల బాబు, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోదాడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలి

**కెయూ ఐక్య కార్యాచరణ సమితి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు ప్రారంభించాలని కెయూ ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ లో మంగళవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకువస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను యూనివర్సిటీ కి అనుకుని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంప్ కార్యాలయం 9 ఎకరాల విస్తీర్ణంలో అదే విధంగా దాని పక్కన యూనివర్సిటీ అనుమతి లేకుండా 3 ఎకరాల్లో నిర్మించిన శు భం గార్డెన్ ను తీసివేసి మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలని కోరారు. అదే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఎలా నిర్మించాలి దానిలో యూనివర్సిటీ టీచింగ్-నాన్ టీచింగ్ పిల్లలకు, స్కాలర్స్ పిల్లలకు ఎంత శాతం సీట్లు ఇవ్వాలనే దానిపై త్వరలో యూనివర్సిటీ ఉద్యోగులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజా సంఘాలు మరియు మేధావులతో చర్చ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు డా.వలి ఉల ఖాద్రి(ఏ.ఐ.వై.ఫ్) డా.రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్(గిరిజన శక్తి) మట్టెడ కుమార్ (కుర్స) బొట్ల మనోహర్ (బి.యస్.ఫ్) బోస్క నాగరాజు (పి.సి.యస్.ఫ్) మాసాని ప్రదీల్ (ఎస్.ఎస్.బి.ఎమ్) చాగంటి సుమన్ (బి.సి విద్యార్థి సంఘం) వంశీ కృష్ణ (పి.డి.యస్.యూ) అలువాల కార్తిక్,బందీగా రాకేశ్ (యూత్ కాంగ్రెస్) సౌరం రాహుల్ (ఎన్. ఎస్.యూ.ఐ) విద్యార్థులు రాజు కుమార్ సందీప్ రూపేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 7 మంది లబ్ధి దారులకు 6లక్షల 20 వేల రూపాయల సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుకు ఎంపీ డా. కడియం కావ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహా య నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. పేదల కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేయూలోకి బయటి వాహనాలకు పాదాచారులకు రద్దు చేస్తూ ఆదేశాలు జారీ

**వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి పాదచారులు, బయటి వాహనాలకు అనుమతిని రద్దు చేస్తూ, వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్కులర్ విడుదల చేశారు. బయటి వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలు, క్రీడా ప్రాంగణంలోని ట్రాక్‌లు, పరిసర ప్రాంతాల దుర్వినియోగం, మరమ్మత్తుల పెరుగుదల లాంటి సమస్యలు అధికమవుతున్నాయని సర్కులర్‌లో ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు.

## బయో టెక్నాలజీ విభాగంలో ప్రాంగణ నియామకాలు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చివరి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. హైదరాబాదులోని బ్రిలియంట్ బయోఫార్మా సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల (క్యాంపస్ ప్లేసెమెంట్స్)లో 12 మంది విద్యార్థులు ఎంపికై, వారికి ఆఫర్ లెటర్లు అందినట్లు బయోటెక్నాలజీ విభాగ అధిపతి డా. టి. శాస్త్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ 18,000 జీతంతో పాటు హెచ్ఆర్ఏ (హౌస్ రెంట్ అలవెన్సు) కూడా చెల్లిస్తారని వెల్లడించారు. అదేవిధంగా, హనమకొండ వాసని హాస్పిటల్ లో ఇద్దరు విద్యార్థులు జూనియర్ ఎంబ్రియాలజిస్టుగా ఎంపికయ్యారని, వారికి కూడా నెలకు రూ. 18,000 జీతం చెల్లిస్తుందని చెప్పారు. విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్రరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా. టి. శాస్త్రితో పాటు, పాఠ్య ప్రణాళిక అధికారి డా. పి. శ్రీనివాస్, ఒప్పంద అధ్యాపకులు డా. రాధిక, డా. మహేందర్, డా. శ్యామసుందర్ చారి,డా. భరత్ కుమార్ పాల్గొన్నారు.

## కేయూ ఎంబిఏ సెకండ్ సెమీస్టర్ పరిక్షా టైం టేబుల్‌ను విడుదల

**విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ ఎంబిఏ (రెండవ సెమిస్టర్) పరిక్షా టైం టేబుల్ ను విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ విడుదల చేసారు, మొదటి పేపర్ జూలై 23 వ తేదిన, రెండవ పేపర్ జూలై 25 వ తేదిన, మూడవ పేపర్ జూలై 28 వ తేదిన, నాల్గవ పేపర్ జూలై 30 వ తేదిన, ఐదవ పేపర్ ఆగష్టు 1 వ తేదిన, అరవ పేపర్ ఆగష్టు 4 వ తేదిన, ఏడవ పేపర్ ఆగష్టు 6 వతేదిన జరుగుతాయి అని, పరిక్షలు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యహ్నాం 1.00 గంటల మధ్య జరుగుతాయి అని వెల్లడించారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ చిర్రా రాజు నియామకం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా, విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజును నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ ఎం. శంకరయ్య నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, 14 సంవత్సరాల బోధనా అనుభవం ఉన్న డాక్టర్ రాజు రెండు అంతర్జాతీయ సదస్సులో, 25జాతీయ సెమినార్ లలో పాల్గొని పత్ర సమర్పణ చేసినారు. గతం లో విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ తెలుగు విభాగ అధిపతిగా కుడా పని చేసారు, ప్రస్తుతం విశ్వవిద్యాలయ ప్లేస్ మెంట్ సెల్ డైరెక్టర్ గా ఉన్నారు, 2024 జూలై నుండి కేయూ పాలక మండలి సభ్యులుగా కొనసాగుతున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ చిర్రా రాజును అబినందించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఢిల్లీ పర్యటనలో బిజీగా చంద్రబాబు

**హోంమంత్రి అమిత్ షాతో భేటీ**
**రాష్ట్ర సమస్యలపై ఇరునేతల చర్చ**
**అశోక్‌గజపతికి గవర్నర్ ఇవ్వడంపై కృతజ్ఞతలు**

**న్యూఢిల్లీ,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు మంగళవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ జరిగినట్టు- సమాచారం. పోలవరం, బనకచర్లపై ఏపీ వైఖరిని కేంద్ర హోం మంత్రికి చంద్రబాబు వివరించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గవర్నర్ గా నియమించడంపై హోం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చంద్రబాబు సుమారు 40 నిమిషాలపాటు కొనసాగిన ఈ సమావేశంలో పలు అంశాలను కేంద్రమంత్రికి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో గాడిలో పెడుతున్నామని అమిత్‌షాకు చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టును రూ.82వేల కోట్లతో ప్రతిపాదించినట్లు- తెలిపారు. గోదావరి మిగులు జలాలను వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందన్నారు. ఏపీ ఎదుర్కొంటు-న్న నష్టంపై ఆర్థిక సంఘానికి నివేదించినట్లు అమిత్‌షాకు సీఎం తెలిపారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించాల్సిన అవసరాన్ని సీఎం.. హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీ-ఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు- సీఎం.. చెప్పారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను సైతం అమిత్ షాకు వివరించారు సీఎం చంద్రబాబు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి చెప్పారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని అమిత్ షా కు చెప్పారు.

# వైకాపా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌పై పోలీసు కేసు

**విజయవాడ,జూలై15(జై భీమ్ న్యూస్):**

వైకాపా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలిచిన వెంటనే ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తామని.. కూటమి నాయకులు, అధికారులను తమ కార్యకర్తల ఇంటి వద్దకే తీసుకెళ్లి రప్పా.. రప్పా చేస్తానని అరుణ్‌కుమార్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కంచికచర్ల తెదేపా నేత సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్సీపై కేసు నమోదైంది.

# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

**విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీ ఫ్ మురళీధరరావు అరెస్ట్**
**ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు- ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు- పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీ ధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

# ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే లక్ష్యం


**వ్యాపార నైపుణ్యాలు వెలికితీసి ప్రోత్సహిస్తాం**
**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్**

**అమరావతి,జూలై15(జై భీమ్ న్యూస్):**

మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారు గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ యాక్సిలరేషన్ ప్రొగ్రాంను తాడేపల్లిలోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారిలో దాగున్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి వారిని బలమైన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకొల్పి అంచెలంచెలుగా రూ. కోటి టర్నోవర్ సాధించే సంస్థలుగా రూపాంతరం చెందేలా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమం ద్వారా ఈ ఏడాదిలో రాష్ట్ర మంతా ఆడిట్ నిర్వహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సురేష్ కుమార్ అన్నారు. మహిళలు చాలా మంది ఆడిట్ లో పాల్గొంటే తమ కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందవన్న అపోహ లో ఉన్నారని, అది వాస్తవం కాదని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా దూరం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. నేడు మన సొసైటీలో ఎన్నో విధాలుగా ఆదాయం పొందే మార్గాలు ఉన్నాయని, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్న సంకల్పం ఉండాలన్నారు. ఉదాహరణకు కుకింగ్, వివిద అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు సైతం ఆదాయాన్ని సమకూర్చుతాయన్నారు. మన గ్రామంలో, మన పట్టణంలోనే సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై శిక్షణ పొంది ఆదాయం ఆర్జించవచ్చన్నారు. మెప్మా ఎండీ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని సంఘంలో ఒక గుర్తింపు కలిగిన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా సిబ్బంది శక్తి వంచన లేకుండ పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రుణాలు ఇప్పించడంతో బాధ్యత తీరిపోయిందనుకోకూడదని, వారి వ్యాపార ఉన్నతికి తమ వంతు సలహాలు, సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కార్పొరేషన్ లలో రఊఆ ఆడిట్ చివరి దశకు వచ్చిందని, మిగిలిన 14 కార్పొరేషన్ లలో కూడా ఆడిట్ ను త్వరలోనే నిర్వహిస్తామని, అటు-పై మన్సిపాల్టీలు, నగర పంచాయితీలలో దశల వారీగా నిర్వహిస్తామన్నారు. ఆడిట్ అంటే వ్యాపారంలో ఉన్న మహిళలకు మరింత మెళుకువలు అందించడం, వారిని ప్రోత్సహించడం వంటివి ఉంటాయని వివరించారు. మెప్మా సిబ్బంది సాధించిన విజయాలను మెమొంటల రూపంలో సంతృప్తి పడరాదని, మహిళా వ్యాపారవేత్తలు సమర్థవంతంగా తమ వ్యాపారాలను నిర్వహించేలా వారికి వెన్నుదన్నుగా నిలచినప్పుడే సంతృప్తి చెందాలని కోరారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని వ్యాపారాన్ని ప్రారంభించి అభివృద్ధిలోకి వచ్చిన పలువురు మహిళా వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన దీప్తి రెడ్డి వ్యాపార విస్తరణలో తన అభివృద్ధిని వివరిస్తూ డ్వాక్రా రుణం రూ. 2లక్షలతో బొటిక్ ను ప్రారంభించానని ఇప్పుడు 12 మందికి తానే ఉపాధి చూపించగలుగుతున్నానని, దాదాపు నెలకు రూ. 5లక్షలు సిబ్బందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరుకున్నానని గర్వంగా తెలిపారు. అలాగే విజయవాడకు చెందిన మరో వ్యాపారవేత్త రమాదేవి మాట్లాడుతూ సెమీ కుకింగ్ చపాతి పరిశ్రమ స్థాపించి నెలకు స్థిర ఆదాయం పొందుతున్నానని సంతోషం వెలిబుచ్చారు. విజయవాడకు చెందిన మరో మహిళా వ్యాపారవేత్త హైమా మాట్లాడుతూ చీరల మాన్యూఫాక్చరింగ్ యూనిట్ ను డ్వాక్రా రుణం రూ. 60వేలతో ప్రారంభించానని ఇప్పుడు రూ. 3కోట్ల టర్నోవర్ కు చేరుకున్నానని వివరించారు. కార్యక్రమంలో ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ శ్రీ వినోద్ కుమార్, భారత ఎస్ఎమ్ఈ ఫోరం డైరెక్టర్ జనరల్ శ్రీమతి సుష్మ మోర్తానియా, మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ శ్రీ నాగ వేంకటేశ్వరరావు కోటిపల్లి గారు అన్ని జిల్లాల ప్రాజెక్ట్ డైరెక్టర్లు,. భారత ఎస్ఎమ్ఈ ఫోరం డైరెక్టర్ - శిక్షణ, నైపుణ్యం మరియు ఇంక్యూబేషన్ శ్రీమతి భవ్య శర్మ మెప్మా సిటీ- మిషన్ మేనేజర్లు, సీఓలు, ఊ౼-రఐలు మరియు ఎస్ఎంఎంలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర

**క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి**
**ప్రధాని మోదీ తదితరుల శుభాకాంక్షలు**



**కాలిఫోర్నియా, జూలై15(జై భీమ్ న్యూస్):**

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు

**ఇస్రో సంస్థ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై15(జై భీమ్ న్యూస్):**

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు. దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు.రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

# శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. టీ-జీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంగా పోలవరం, కొల్లేరు అభివృద్ధి: నాదెండ్ల

**ఏలూరు,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని, మౌలిక వసతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంజాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పోలవరం, కొల్లేరును పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

## 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్ ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఎఐడిఎస్ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు-,కార్పొరేటు- విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్




**43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి**
**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## వాణిజ్య పన్నుల శాఖలో ముగ్గురి బదిలీ

**అక్కడే తిష్టవేయడంతో ప్రభుత్వం చర్యలు**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

వాణిజ్య పన్నులశాఖలో ముగ్గురు అదనపు కమిషనర్లపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. చాలాకాలంగా డివిజన్లు వదిలి వెళ్లని వీరు అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదనపు కమిషనర్లుగా పదోన్నతులు పొందినా డివిజన్లు వదిలి వెళ్లడానికి ఈ ముగ్గురు ఒప్పుకోవట్లేదని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వీరిపై బదిలీ వేటు పడింది. సికింద్రాబాద్ నుంచి వాసవీ జగన్నాథం, అబిడ్స్ నుంచి లావణ్య, మాదాపూర్ నుంచి గీతకు స్థానభ్రంశం కల్పించింది. వారి స్థానాల్లో ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న జాయింట్ కమిషనర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అబిడ్స్ అదనపు కమిషనర్ లావణ్య.. అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు- ఫిర్యాదు అందింది. ఈ వ్యవహారంపై మీడియాలో వచ్చిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. మంగళవారం ఉదయం నుంచి లావణ్యపై వచ్చిన ఫిర్యాదులు, స్పందించిన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ హరిత.. అబిడ్స్ డివిజన్‌లో చోటు- చేసుకున్న వ్యవహారంపై ఆరా తీసారు. మరోవైపు వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో ఖాళీగా ఉన్న పోస్టులకు బదిలీ చేశారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

## తెలంగాణకు అన్యాయం జరగదు

**కరీంనగర్,జూలై15(జై భీమ్ న్యూస్):**

తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మీరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు

**పెద్దపల్లి,జూలై15(జై భీమ్ న్యూస్):**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు. పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోంది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరపున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీనపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు- పోలీసుల వ్యూహాత్మక చర్యలు, ఇటు- ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు

**8మంది మృత్యువాత**

**నైనిటాల్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం జరిగింది.. టూరిస్ట్ వాహనం అదుపుతప్పి లోయలో పడటంతో 8 మంది మృతి చెందారు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ లోని పిథోరాగఢ్ మూవాని ప్రాంతంలో జరిగింది ప్రమాదం.పిథోరాగఢ్ లో యాత్రికులను తీసుకుళ్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.లోయలో పడ్డ మృతదేహాలను వెలికితీసి.. క్షతగాత్రులను రక్షించేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 13 మంది ప్రయాణికులతో వెళ్తున్న టూరిస్ట్ వాహనం మున్సియారి నుండి బోక్తా గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. భండారి గ్రామ వంతెన సమీపంలో రోడ్డు పక్కన ఉన్న లోయలోకి పడిపోయింది వాహనం. గమ్యస్థానానికి కేవలం 25 అడుగులు దూరంలోనే ప్రమాదం జరిగింది.వాహనంలో ఉన్నవారంతా బొక్తా గ్రామానికి చెందినవారని తెలుస్తోంది.

## వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు

**అమరావతి,జూలై15(జై భీమ్ న్యూస్):** తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర దుమారమే రేగింది.. అయితే, ఈ వ్యవహారంలో వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఏపీ హైకోర్టు సీరియస్ అయ్యింది.. ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను హైకోర్టు తప్పుబట్టింది.. మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలు ఏంటి? అంటూ మండిపడింది.. మహిళా ఎమ్మెల్యేకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించింది.. అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించలేం అని స్పష్టం చేసింది.. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మందలించింది . అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నియంత్రణలో ఉండాలని హైకోర్టు హెచ్చరించింది.. మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది హైకోర్టు.. మీ వ్యాఖ్యలతో న్యూసెన్స్ చేశారని తీవ్రంగా వ్యాఖ్యానించింది.. ఇక, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు..

## డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసు

**భర్తతో పాటు కుటుంబ సభ్యుల అరెస్ట్**

**హన్మకొండ,జూలై15(జై భీమ్ న్యూస్):**

డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్య కేసులో ఆమె భర్త సృజన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు- కాజీపేట పోలీసులు తెలిపారు. ప్రత్యూష-సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు- ఆస్పత్రి పబ్లిసిటీ- కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఇన్‌ఫ్లూయెన్సర్‌ను వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయని, వారే హత్య చేశారని ప్రత్యూష తల్లిదండ్రులు ఆరోపించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు- తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

**మెదక్,జూలై15(జై భీమ్ న్యూస్):**

మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు- దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనిల్ తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు- ప్రకటించారు. పెట్రోలు బంక్ నిర్వహిస్తున్న అనిల్.. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. ఇదే మండలం చిన్నఘనపూర్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు అదుపు తప్పి కల్వర్టుకు వాహనం ఢీకొట్టింది. దీంతో కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. అనిల్‌కు తీవ్రగాయాలు కావడంతో అక్కడున్న వారు గమనించి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అయితే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా బుల్లెట్ల విషయం వెలుగులోకి వచ్చింది. ప్రత్యర్థులు కారు ఆపి తుపాకీతో కాల్చినట్లు ప్రచారం సాగుతోంది.

## పరామర్శల పేరుతో దండయాత్ర

**విశాఖపట్టణం,జూలై15(జై భీమ్ న్యూస్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆ పార్టీ చీఫ్ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖ పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అబ్బద్ధాలను ప్రచారం చేయడంలో ఆరి తేరిందన్నారు.. వాళ్ల భాష, పరామర్శలు రాష్ట్ర ప్రజలు అంతా చూస్తున్నారన్న ఆయన.. వేలాది మందితో వెళ్లి చేసేది పరామర్శా? లేక దండ యాత్రో.. వాళ్లే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. వైఎస్ జగన్.. వెళ్లిన ప్రతీసారీ దురదృష్టకర ఘటనలు జరుగుతున్నాయి... కొట్లాటలు, రాళ్ల దాడులు చేయడం, వికృతమైన భాష వాడటం.. లేదంటే కార్యకర్తలను కార్లతో తొక్కించి చంపేయడం కనిపిస్తోందని ఫైర్ అయ్యారు..ఇక, చంపేసిన తర్వాత పశ్చాతాపం కూడా లేకుండా..? మా కార్యకర్తే కదా.. మీకేమీ నొప్పి అని అడుగుతున్నారు అంటూ వైసీపీపై మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.. పరిహారం ఇచ్చాం కనుక మీకేమీ సంబంధం అనేది బాధ్యతా రాహిత్యం అవుతుందన్నారు.. ఇది ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మానసిక ధోరణికి నిదర్శనం అన్నారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం

### ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగస్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుడగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంఛింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోతున్నాయని బాధ పడుతున్నట్లు- చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.





# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు




### సంచలన వివరాలు వెల్లడించిన నిర్మాత

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడు సంవత్సరాల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా బడ్జెట్‌పై ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. రూ.835 కోట్లతో రానుందని టాక్ వినిపించింది. తర్వాత రూ.1600 కోట్లని.. మొదటిభాగం రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు వాటన్నిటికీ చెక్ పెడుతూ నిర్మాతే అధికారికంగా దీని బడ్జెట్‌ను రివీల్ చేయడం వైరల్‌గా మారింది. ఇక ఇందులో ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.


# హరిహరవీరమల్లు పార్-2 మరింత పవర్‌ఫుల్

### ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

# కుబేరనుంచి శంకరా సాంగ్ విడుదల

జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ- 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.




HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM